వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం 20 ఆగస్టు 2026



## భారీ మొత్తంలో రేషన్ బియ్యం పట్టివేత

రేగొండ (వాయిస్ టుడే): పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేసిన 444.75 క్వింటాళ్ల బియ్యాన్ని భూపాలపల్లి పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ భాస్కర్ల రాజు రేగొండ మండల కేంద్రంలో గల పాత రైస్ మిల్ గోదాములో తనిఖీలు నిర్వహించగా భారీ ఎత్తున ౹ాణా బియ్యం బస్తాలు గుర్తించారు.ఇట్టి సమాచారాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మరియు జిల్లా మేనేజర్ కు తెలియపరచగా ,వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి లభ్యమైన మొత్తం బియ్యం ౹ాణా బియ్యంమే అని ప్రాథమికంగా నిర్ధారించారు. తదుపరి బియ్యం బస్తాలను లెక్కించి పంచనామా నిర్వహించి సుమారు 444.75 క్వింటాళ్ల బియ్యంగా నిర్ధారణ చేసారు.ఇట్టి బియ్యాన్ని అధికారికంగా స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు సమీపంలో గల మారుతి రైస్ మిల్ లో భద్రపరిచినట్టు అధికారులు పేర్కొన్నారు.ఇట్టి బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసిన పాత రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ మరియు వాహన డ్రైవర్లు తూర్పాటి శ్రీనివాస్, సాంబశివుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం పోలీసులకు అప్పగించారు.ఇంత భారీ స్థాయిలో రేషన్‌బియ్యం పట్టుబడటంతో దీని వెనుక ఉన్న సరఫరా దారులు, బియ్యం ఎక్కడి నుంచి సేకరించారు,ఎక్కడికి తరలిస్తున్నారు ఎవరికి చేరవేస్తున్నారో అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నట్లు, ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం చట్టరీత్యా నేరమని అధికారులు తెలిపారు.ఈ దాడులలో ఇూూ కిరణ్, జిల్లా మేనేజర్ రాములు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ భాస్కర్ల రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## సుల్తానాబాద్‌లో రైతన్న ఎంటర్‌ప్రైజెస్‌కు శ్రీకారం

**రైతుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పరికరాలు**

**రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఆగస్టు–19 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ రహదారిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కుమారుడు లక్ష్మణ్, నూతనంగా ఏర్పాటు చేసిన రైతన్న ఎంటర్ప్రైజెస్ మంత్రులు ఘనంగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన వ్యవసాయ పరికరాలు, తదితర అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు.సుల్తానాబాద్ ప్రాంత రైతులకు ఒకే చోట వ్యవసాయానికి సంబంధించిన వివిధ ఉత్పత్తులు, పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. రైతన్న ఎంటర్ప్రైజెస్ ద్వారా రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈ రైతులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడంతో పాటు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కూడా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్ లు ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, కాంగ్రెస్ నాయకులు అంతటి అభినవ్, శివ యువకులు రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు..



## శక్తి స్కీమ్‌ను తొలగించాలని విద్యార్థుల నిరసన

నర్సాపూర్ (వాయిస్ టుడే) నియోజకవర్గంలో హత్నూర మండలం పురకల్ ఖానాపూర్ శివారులో గల రత్నపూరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల వద్ద విద్యార్థులు శక్తి స్కీమ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు కళాశాల ఎదుట బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శక్తి స్కీమ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే శక్తి స్కీమ్‌పై తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల నిరసనకు ఏబీవీపీ నాయకులు మద్దతు తెలిపారు.

# మాకు న్యాయం చెయ్యండి...

## కేసరపల్లి వాసులు గగ్గోలు



కృష్ణా జిల్లా/గన్నవరం :(వాయిస్ టుడే): గన్నవరం మండలం కేసరపల్లి న్యూ కాలనీ డవలప్మెంట్ వాసులు నిరసనకు దిగారు. మంగళవారం కేసరపల్లి మానికొండ రోడ్డులో న్యూ కాలనీ వద్ద టెంట్ వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ గన్నవరం ఎయిర్ పోర్ట్ అధికారులు స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సర్వే నెంబర్ 284/1 భూమిని కొలిచేందుకు రావడం జరిగిందని అన్నారు. కానీ ఈ భూమి 1964 సంవత్సరంలోనే మీర్జాపురం జామిందారు ద్వారా 4 ఎకరాల 80 సెంట్లు రిజిస్ట్రేషన్ చెయ్యడం జరిగిందన్నారు. మధ్యలో కొంతకాలం క్రితం పలువురు స్థానికులు కొంత భూమి మీద దొంగ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. దాని మీద కోర్టుని ఆశ్రయించగా తమ వైపే తీర్పు రావడం జరిగిందన్నారు. కానీ మరల వేరే మహిళ కొంత భూమి తనదంటూ దొంగ డాక్యుమెంట్ పుట్టించడం జరిగింది. దాని పై కూడా కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న భూమి టమదంటూ విమానాశ్రయ అధికారులు భూమిని స్వాదీన పరుచుకునేందుకు ప్రయత్నం చెయ్యగా అడ్డుకోవడం జరిగిందన్నారు. అసలు ఈ భూమి ఎయిర్ పోర్ట్ కి సంబంధించింది ఐతే ఇంత కాలం ఎందుకు వదిలేసినట్టు అంటూ ప్రశ్నించారు. దానికి తోడు గతంలో గన్నవరం తహసీల్దార్ గా పని చేసిన నరసింహారావు ఇచ్చిన డాక్యుమెంట్ కూడా తప్పుడు డాక్యుమెంట్ అని ఇప్పటి తహసీల్దార్ శివయ్య అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్ని ఆధారాలు మా దగ్గర ఉన్నా కానీ తహసీల్దార్ శివయ్య ఎందుకు ఎయిర్ పోర్ట్ అధికారుల వైపు మాట్లాడుతున్నారో అర్ధం కావడం లేదన్నారు. ఈ విషయం పై స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ను కలిసి పరిస్థితి వివరించగ గన్నవరం తహసీల్దార్ శివయ్యతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. అనంతరం తహసీల్దార్ శివయ్య తమ డాక్యుమెంట్ పేపర్స్ తీసుకురమ్మని కోరగా అయన దగ్గరకు వెళ్లడం జరిగిందన్నారు. ఐతే తహసీల్దార్ తమవి దొంగ డాక్యుమెంట్స్ అని ఎయిర్ పోర్ట్ అధికారుల వద్ద ఉన్నాయే అసలైన డాక్యుమెంట్స్ అనటం విడ్డురంగా ఉందన్నారు. అనంతరం గుడివాడ ఆర్డీవోని కలిసి తమ సమస్యని తెలియపరిచి సర్వే జరిగే సమయంలో ఎయిర్ పోర్ట్ అధికారుల వద్ద ఉన్న డాక్యుమెంట్స్ కూడా తీసుకురావాలని అలానే మా లాయర్ సమక్షంలో సర్వే చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందించిన గుడివాడ ఆర్ డి ఓ ముందుగా నోటీసు ఇచ్చిన తరువాతే మీ లాయర్ సమక్షంలోనే డాక్యుమెంట్ లు పరిశీలించి న్యాయం చేస్తానని తెలిపారన్నారు. కానీ తహసీల్దార్ శివయ్య 18 వ తేదీ సర్వే జరుగుతుందని సర్వేయర్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. దానికి తాము సిద్ధంగా లేమని ఈ నెల 29 కానీ 30వ తేదీలలో సర్వే కు డాక్యుమెట్స్ తో హాజరువుతామని తెలపడం జరిగిందన్నారు. కానీ ఈ రోజు రెవిన్యూ సిబ్బంది వచ్చి హడావుడిగా సర్వే చేస్తున్నామని చెప్పడంతో అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. అంత హడావుడిగా సర్వే చెయ్యాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు. 1964 సంవత్సరంలో మీర్జాపురం జామిందారు మాకు స్వాదిన పరిచిన భూమిని కాపాడి పరిరక్షించవలసిందిగా న్యూ కాలనీవాసులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యూ కాలనీ కమిటీ సభ్యులు మెట్రూ అంతోని, సాతులూరి రవి ప్రకాష్, పొంగులేటి సుధాకర్, దాసరి యేసుపాదం, నీలం మహోదయ అంతోని గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఝరాసంగంలో ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ఝరాసంగం (ఆగస్టు 19) వాయిస్ టుడే : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఝరాసంగం మండల కేంద్రంలో ఫోటోగ్రఫీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా మండలంలో ఈ వేడుకను నిర్వహించారు. మండల అధ్యక్షుడు ధనసిరి దినకర్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. కృష్ణ, కోశాధికారి కె. ప్రకాష్‌ల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను ఆలపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కెమెరా ఆవిర్భావం, ఫోటోగ్రఫీ ప్రస్థానం, నేటి సమాజంలో ఫోటోగ్రఫీకి ఉన్న ప్రాధాన్యత గురించి వివరించారు. అలాగే మండలంలోని ఫోటో, వీడియోగ్రాఫర్లకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సభ్యులు శ్రీనివాస్, చిన్న, శ్రీకాంత్, సందీప్, జనార్ధన్, దత్తు, లడ్డు, విష్ణు, గోపాలరెడ్డి, నాగేష్, మచేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



ఝరాసంగం ఆగస్టు 19 (వాయిస్ టుడే) : జహీరాబాద్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జహీరాబాద్ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు బుధవారం లక్కీ మినీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, సంఘం నాయకులు, సభ్యులు పాల్గొని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా సమాజంలోని చారిత్రక, సామాజిక, సాంస్కృతిక సంఘటనలను భవిష్యత్ తరాలకు భద్రపరిచే గొప్ప కళ అని వక్తలు పేర్కొన్నారు..ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లు, సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఫోటోగ్రాఫర్ల ఐక్యతతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఫోటోగ్రాఫర్స్ సంఘం ప్రతినిధులు, సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు మరియు పలువురు ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వ్యక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది

# కుల గణన శాస్త్రీయంగా జరగాలి

## బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్

ఖమ్మం జిల్లా ఆగస్ట్ 19 (వాయిస్ టుడే) : కులగనన పై స్పష్టత ఇవ్వాలని బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 14న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో జనగణన షెడ్యూల్లోని పదవ అంశంలో షెడ్యూల్ క్యాస్ట్/ షెడ్యూల్ ట్రైబ్/ కులం అని మాత్రమే పేర్కొన్నారని, ఓబీసీ/ ఎస్ ఈ బీ సీ వర్గాలను విడిగా ప్రస్తావించకపోవడంతో వారిలో ఆందోళన నెలకొంధని డా: అశోక్ అన్నారు. బుధవారం నాడు జడ్పీ సెంటర్ ప్రాంతంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో బీసీ సంఘం నాయకులు మోర పాపారావు అధ్యక్షతన జరిగిన బీసీ చైతన్య సదస్సులో ప్రముఖ సామాజికవేత్త, బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని బీసీ మ్యానిఫెస్టో పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ ఎండెడ్ కుల నమోదు విధానం వల్ల ఎస్ఇసిసి –2011లో అక్షర దోషాలు, స్థానిక పేర్లు, పర్యాయపదాలు, ఉప కులాల పేర్ల తేడాలతో అనేక రకాల విభజనలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ప్రతి కులానికి ప్రత్యేక డిజిటల్ కోడ్ కేటాయించాలని, జాబితాలో లేని కులాల కోసం ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయన సోమవారం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, మరియు సెన్సెస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణకు లేఖ రాశారు. వివిధ బీసీ కులాల సంఘ నాయకులతో కలిసి బీసీల వాటాను శాస్త్రీయంగా తేల్చాలని ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్



నెంబర్ను ఇస్తూ ఆ కులాలన్నింటినీ బీసీ కాలం పెట్టి అందులో చేర్చాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు సీనియర్ న్యాయవాది కొండ బత్తుల యాదగిరి మాట్లాడుతూ కుల గాన విధానం శాస్త్రీయంగా లేదని 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే కులగన న చేస్తామని డొంక తిరుగుడు విధానాలతో బీసీలకు అన్యాయం చేసిందని, చైతన్యవంతులైన బీసీ ప్రజలు మరో మారు మోస పోవడానికి సిద్ధంగా లేరని, స్పష్టత ం శాస్త్రీయత లేని కుల గణన విధానం మాపై రుద్దుతే ఈసారి తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ ,కుల సంఘాల నాయకులు పరుసగా కత్తి నెహ్రూ, మోర కృష్ణ,గొంగర వెంకటనారాయణ, ఊరుగొండ సైదులు, =జీజ కృష్ణ, వేముల మల్లయ్య, పూలగాని శ్రీనివాస్ గౌడ్, గౌరీశెట్టి సత్యనారాయణ, అచ్చ శ్రీనివాస్, మంగలి సీతారాములు, అహ్మద్ పాషా, డాక్టర్ డేవిడ్ ఏలియా పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**